పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి

అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

సిద్దిపేట అర్బన్, జూలై 27 : పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని తద్వారా పిల్లలకు సంక్రమిం చే వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎన్సాన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, గర్భిణులకు తప్పనిసరిగా సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో పాటు పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి శ్రీనివాస్, కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న జింకల పర్వతాలు యాదవ్

చేర్యాల, జూలై 27 : పట్టణంలోని శుభోదయ పాఠశాలలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల నిబంధనలకు పాతర వేసి ఇష్టారాజ్యంగా కొనసాగిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నదని సమగ్ర విచారణ జరిపి విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన డీఈవో శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. పాఠశాలలో గ్రౌండ్ లేదని, అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేరన్నారు. అనుమతి లేకుండానే బస్సులు తిరుగుతున్నాయన్నారు. శ్రీచైతన్య పాఠశాలకు అసలు అనుమతి లేకపోయినా దర్జాగా నడిపిస్తున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పండ్ల పంపిణీ



పిల్లలకు పండ్లను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పద్మాలక్ష్మణ్‌గౌడ్

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 27 : ధూళిమిట్ట మండల కేంద్రంలో నాచగోని సాయికిరణ్ 13వ వర్ధంతిని పురస్కరించుకొని 'నాచగోని సాయికిరణ్ ట్రస్ట్' ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు మాజీ సర్పంచ్ నాచగోని పద్మాలక్ష్మణ్ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, దుర్గా భవాని, రజిత, హెల్పర్లు సమత, విజయ, లక్ష్మి, ట్రస్ట్ సభ్యులు నాచగోని వెంకటేశ్‌గౌడ్, సంధ్య, నాయకులు నాచగోని పూర్ణచందు, చెన్నోజు రాజు, తుమ్మ గోపి, తుమ్మ వెంకటేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి మనమే ఇవ్వాలి

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

చేర్యాల, జూలై 27 : చదువుకునే విద్యార్థులే కాదు చదువు చెప్పిన ఉపాధ్యాయులు తమ పాఠశాలకు ఇతోధికంగా సేవలు అందిస్తూనే ఉండాలని మండలంలోని కొత్త దొమ్మాట యూపీఎస్ హెచ్ఎం వెంకటరమణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చింతల మమత కోరారు. 12 ఏండ్లుగా పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతి, బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులు కొండల్‌రెడ్డి, రామలింగం, రామచంద్రమూర్తి, వెంకటేశ్, వేణుగోపాల్, జీవితలను శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ, ప్రమోషన్‌పై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు బీరువా, వాటర్ ఫిల్టర్ అందజేశారు. అనంతరం ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు చందన, అశ్విన్, అర్జున్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చెప్యాల పాఠశాలలో పురుగుల అన్నం

- ఎలా తినాలంటూ.. ఉపాధ్యాయులతో విద్యార్థుల వాగ్వాదం
- పట్టించుకోని టీచర్లు

చెప్యాల జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని ఉపాధ్యాయులతో వాగ్వాదం చేస్తున్న విద్యార్థులు

మిరుదొడ్డి, జూలై 27 : పురుగుల అన్నం ఎలా తినాలంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులతో విద్యార్థులు వాగ్వాదానికి దిగిన ఘటన మిరుదొడ్డి మండలంలోని చెప్యాల జడ్పీ పాఠశాల శనివారం జరిగింది. శనివారం చెప్యాల జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం భోజన కార్మికులు వడ్డించారు. భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు కంగు తిన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులను సముదాయించడానికి విఫలయత్నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు నిర్లక్ష్యంతోనే మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు ఉపాధ్యాయులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. పది రోజుల నుంచి మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని తెలిపినా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులకే వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పురుగులు లేని పౌష్టికాహారాన్ని మాకు అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

నాగపురిలో అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు

చేర్యాల, జూలై 27 : భారతదేశానికి అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఉన్నత, ప్రౌఢమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య, మల్లికార్జున్ అన్నారు. మండలంలోని నాగపురిలో శనివారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎంలు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, అబ్దుల్ కలాం సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు తుమ్మ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండ మీది కర్ణాకర్, ఉపాధ్యక్షుడు గూడెపు మహేశ్, కమిటీ ప్రతినిధులు తలారి శ్రీనివాస్, నాగపురి సత్యనారాయణ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

దుబ్బాకలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక, జూలై 27 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ శనివారం దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను గెలిపించి, పార్లమెంట్‌కు పంపిస్తే బడ్జెట్‌లో తెలంగాణ కు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహించి తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నరేశ్, భరత్, శ్రీకాంత్ తేజ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి శివాలయ భూమిని రక్షించాలి

చేర్యాల, జూలై 27 : మండలంలోని శభాష్‌గూడెం గ్రామానికి చెందిన వీరభద్ర స్వామి శివాలయం భూములను పరిరక్షించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో ఉప్పల రామచంద్రయ్య కుమార్తె లక్ష్మి పట్టా చేసుకొని ఈ భూమిని ఆక్రమించుకోవడానికి యత్నిస్తుండడంతో పాటు సర్వే కోసం ఏడీ, సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకోగా శనివారం కొలతలు వేసేందుకు వస్తానని ఆయన నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఆలయ భూమిని కొలతలు వేయవద్దని, భూమి దేవుడికే చెందాలని సర్వే నిలిపి వేయాలని కోరుతూఅధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, మాజీ సర్పంచ్ స్వప్నకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో విష్ణు సహస్ర నామార్చన, పారాయణం

సహస్ర నామార్చన పారాయణంలో పాల్గొన్న ధార్మిక సేవా సమితి బృందం సభ్యులు

వర్గల్, జూలై 27 : నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆషాఢ మాసం చివరి శనివారం సందర్భంగా ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో సత్సంగ సమితి అధ్యక్షుడు కొండ సూర్యనారాయణ శాస్త్రి బృందం, భ్రమరాంబిక సేవా సమితి అధ్యక్షుడు శ్రీమతి మహాలక్ష్మి బృందం, ధార్మిక సేవా సమితి సభ్యులు శ్రీవిష్ణు సహస్ర నామార్చన పారాయణం పఠించారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది పాండు, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

గజ్వేల్ దవాఖానలో వార్డుల్లో పర్యటిస్తున్న కాయకల్ప బృందం సభ్యులు

గజ్వేల్, జూలై 27 : గజ్వేల్‌లోని జిల్లా ప్రభుత్వ దవాఖానను శనివారం కాయకల్ప బృందం సభ్యులు సందర్శించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలను బృందం సభ్యులు దశరథ్, ప్రశాంత్, నరేందర్ రాజన్‌లు సూపరింటెండెంట్ సాయికిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోని ఆయా వార్డుల్లో పర్యటించిన అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం దవాఖాన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సూపరింటెండెంట్ సాయికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఏవో రాము, డాక్టర్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

హుస్నాబాద్ బస్టాండ్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఈడీ వినోద్‌కుమార్

హుస్నాబాద్, జూలై 27: హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హుస్నాబాద్ బస్టాండ్‌ను సందర్శించి ఆధునికీకరణ పనులు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్టాండ్ ఆధునీకరణ కోసం ప్రభుత్వం రూ.2కోట్ల నిధులు మంజూరు చేసిందని, వీటిని సక్రమంగా వినియోగించుకొని ప్రయాణికులకు కావాల్సిన విధంగా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈఈ పోచలింగం, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఇతర ఇంజినీరింగ్, డిపో అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 27 : సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మండలంలోని లద్నూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి అన్నారు. శనివారం వన మహోత్సవంలో భాగంగా హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు రామడుగు బాలరాజు, జీడి కంటి సుదర్శన్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 27 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మద్దూరు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం గ్రామంలో చేపట్టిన డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఎక్కువ కాలం నిల్వ పాత్రలలో నుంచి నీటిని తొలగించడంతో పాటు దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా మురుగునీటిలో ఆయిల్‌బాల్స్‌ను వేశారు. గడ్డిని తొలిగించేందుకు మందును పిచికారీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

గజ్వేల్, జూలై 27: రాష్ట్ర ప్రభుత్వం రజకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వృత్తితో పాటు సేవాభావంతో చేసే రజకుల సమస్యల పరిష్కానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రజకులకు సరైన కేటాయింపులు లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రజకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించి, ఫెడరేషన్‌కు అధ్యక్షుడిని నియామించాలన్నారు.

కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలి

నారాయణరావుపేట, జూలై 27 : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శానిటేషన్ వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు భాస్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం నారాయణరావుపేట తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు బాబు, ఋషి, బబ్లు, శ్రీకాంత్, అజయ్ గౌడ్, స్వామి ప్రశాంత్, అజిత్, రాజు, తేజ, సాగర్, శరత్, బాబు, అభి పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

ములుగు, జూలై 27 : ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని కొత్తూరులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాలు... ములుగుకు చెందిన సాయికుమార్ (22) తన మిత్రుడు శివకుమార్‌తో కలిసి మేడ్చల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కొత్తూరు సమీపంలో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో సాయికుమార్‌కు అక్కడిక్కడే మృతి చెందాడు. శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సాయికుమార్ మృతదేహాన్ని పంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి, శివకుమార్‌ను వైద్యం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు హాఫ్ మారథాన్

సిద్దిపేట, జూలై 27 : సిద్దిపేట శివారులోని రంగనాయకసాగర్ కట్టపై ఆదివారం హాఫ్ మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాపురెడ్డి, రాజు తెలిపారు. సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో రన్నర్ నిరంజన్‌తో కలిసి బాపురెడ్డి, రాజు మాట్లాడారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ట్రాఫిక్‌ను నియంత్రిస్తాం ఇబ్బందులు తొలిగిస్తాం

సిద్దిపేట టౌన్, జూలై 27 : ట్రాఫిక్‌ను నియంత్రించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేస్తామని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సిద్దిపేట సర్కిల్ పరిధిలో పలు ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను శనివారం పోలీసు సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై గోపాల్‌రెడ్డి, ఏఎస్సై ఉమేశ్, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

వర్గల్, జూలై 27 : మండల పరిధిలోని చాందఖాన్‌మక్త గ్రామ శివారులోని పెద్ద మ్మగుడి వద్ద ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. గజ్వేల్ రూరల్ సీఐ, టాస్క్‌ఫోర్స్ సీఐలు సిబ్బందితో కలిసి శుక్రవారం నిందితుడి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని గౌరారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. బీహార్ రాష్ట్రం మాధేపూర్ జిల్లా యోగిరాజ్ గ్రామానికి చెందిన మలాకాత్ బైక్‌పై అనుమానస్పదంగా కనిపించడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బైక్‌ను తనిఖీ చేయగా 50 గ్రాముల గంజాయి దొరికింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని గజ్వేల్ కోర్టుకు రిమాండ్‌కు పంపామని ఎస్సై శివకుమార్ తెలిపారు.

మహిళ ఆదృశ్యం

అక్కన్నపేట, జూలై 27: మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన రజియాభేగం (50) అదృశ్యంపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయభాస్కర్ చెప్పారు. గౌరవెల్లికి చెందిన రజియాభేగం కూరగాయల చిరు వ్యాపారం చేసేదని, ఈ నెల 18న హుస్నాబాద్ అంగడికి కూరగాయలు తీసుకొచ్చి, తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త షరఫోద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంధ్యను సత్కరించిన అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, జూలై 27 : పాండిచ్చేరి కేంద్ర విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని సంధ్య ఉత్తీర్ణురాలై పీజీ మెరైన్ బయాలాజీలో ప్రవేశం పొందింది. ఈ సందర్భంగా సంధ్యను అధ్యాపకులు అయోధ్యరెడ్డి, విశ్వనాథం, మధుసూదన్‌రెడ్డి, పుణ్యమ్మలు సత్కరించారు.

టింబర్ డిపో యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య

సిద్దిపేట టౌన్, జూలై 27 : సామిల్, టింబర్ డిపో యజమానులుఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టింబర్ డిపో ఫెడరేషన్ చిత్త శుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ టింబర్ డిపో ఫెగరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య స్పష్టం చేశారు .సిద్దిపేట టీటీడీ కల్యాణ మండపంలో శనివారం సిద్దిపేట జిల్లా టింబర్ డిపో ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సభ్యులు బాలరాజు, సాయన్నగారి సుందర్, అన్వర్, రాజన్న, సత్యనారాయణ, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో గొల్ల కురుమలకు అన్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరి యాదవ్

చిన్నకోడూర్, జూలై 27: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గొల్ల కురుమలకు అన్యాయం జరిగిందని గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా మందబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా గొల్ల కురుమలకు పెట్టకుండా మొండిచేయి చూపించిందన్నారు. సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మామిళ్ల ఐలయ్య యాదవ్, అఖిల భారత యాదవ సంఘం నాయకులు రాము యాదవ్, రాములు పాల్గొన్నారు.

లచ్చపేట విద్యార్థికి ప్రథమ బహుమతి

విద్యార్థిని సృజనకు బహుమతి ఇస్తున్న విద్యాశాఖ నోడల్ అధికారులు

దుబ్బాక, జూలై 27 : సిద్దిపేటలో నిర్వహించిన జపాన్ సకుర సైన్స్ జిల్లా స్థాయి పోటీల్లో దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట (ఆదర్శ) మాడల్ స్కూల్ విద్యార్థిని తుమ్మ సృజన ప్రథమ స్థానంలో నిలిచింది. లచ్చపేట విద్యార్థిని తుమ్మ సృజనకు విద్యాశాఖ నోడల్ అధికారులు, సైన్స్ అధికారులు బహుమతి అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుప్రియ విద్యార్థినిని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న 33 మంది విద్యార్థుల నుంచి ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి, వారిని నవంబర్ 10 నుంచి 16 వరకు జపాన్‌లో జరిగే సకుర సైన్సు పోటీలకు పంపిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవాలి

శ్రీనివాసులును సన్మానిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట కమాన్, జూలై 27 : ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులును శనివారం విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాలల సమాఖ్య కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి , వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు అశోక్, శ్రీనివాస్, తోట సతీష్, హరికిషన్‌లతో పాటు సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్, జూలై 27 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం రూ.8వేల జరిమానా విధిస్తూ శనివారం తీర్పును ఇచ్చిందని వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు తెలిపారు. సర్కిల్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 12 మందిని పట్టుకున్నామని తెలిపారు. వారిని న్యాయమూర్తి శ్రావణి ముందు హాజరు పరచగా జరిమాన విధించారు.

ఆగస్టు 9న మాదిగల మహాధర్నా

తొగుట, జూలై 27 : ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీలో ఆగస్టు 9న నిర్వహించనున్న మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, మాదిగ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లింగాల కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చలో ఢిల్లీకి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల స్వామి, రమేశ్, రాజయ్య, స్వామి, సాయిలు కృష్ణ, బొంబాయి వెంకన్న పాల్గొన్నారు

ఉద్యోగుల భద్రత మన బాధ్యత

సిద్దిపేట, జూలై 27 : ఉద్యోగుల భద్రత మన బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని వేములవాడ రోడ్డు డివైడర్, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షంలో పనిచేస్తున్న సిబ్బందికి వెంటనే రేయిన్ కోట్లు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం రంగనాయక సాగర్‌పై జరగనున్న సిద్దిపేట ఆత్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మారథాన్ పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

సీపీఆర్‌పై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన

సిద్దిపేట, జూలై 27 : గుండెపోటు వచ్చిన సమయంలో సీపీఆర్ చేసి వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది రాజేందర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించాలి

మిరుదొడ్డి, జూలై 27 : విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల్లో నిలవాలని మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు అన్నారు. శనివారం ధర్మారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలోనే సేంద్రియ ఎరువు తయారీ

హుస్నాబాద్ టౌన్, జూలై 27: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సేంద్రియ ఎరువును తయారు చేసుకునేలా ప్రత్యేకంగా ఆన్‌సైట్ కంపోస్ట్ డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తినగా మిగిలిన ఆహారాన్ని వృథా చేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రమ్ములో